## దంతాదావన విధి

దంతాదావన విధి ఎట్లనగా ప్రాతఃకాలమునందు పచ్చి పుల్లతో గాని ఎండుపుల్లతోగాని దంతాదావన చేసుకోవలెను. కరిపాదములను శుభ్రముగా కడిగిన పిమ్మట సుస్థిరముగా కూర్చుంది కుడి చేతిని మోకాలి లోపల వుంచుకొని వగరు చేదు కారము వాసనకలవియు, పాలు ముండ్లు కలిగి ఉన్నటువంటి, చెట్ల సంభందమైన పుల్లలను తెచ్చి కొనలను బాగా నమిలి దంతాదావన చేయవలెను. 12 అన్గు లములు పొడవుకలదియు చిటికెన వ్రేలు చివరంత లావుగా వున్న పుల్లతో దంతములను తోమి నాలికను కూడా గీయవలెను. దంతములు చిన్నవిగా నుండిన యెడల సన్నముగా నుండినదియు, కొంచెము ధృడముగా నుండిన యెడల పుల్ల మధ్యముగా నుండినదియు, దంతములు బాగా పటుత్వముగా నుండిన యెడల దానికి తగినట్లు గా ఉండవలెను. మామిడి పున్నాగ, మారేడు, ఉత్తరేణి, దిరిశన, మర్రి, చండ్ర, జాజి మొదలగు వృక్షముల సంభందమైన పుల్లలతో వుత్తరముఖముగా గాని, తూర్పు ముఖముగా గాని కూర్చుంది దంత దావలన చేయవలెను.